పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# మా బడి మాకు ఇవ్వండి...

## మా బడిని విలీనం చేయొద్దు...

## కళ్ళ ముందర ఉన్న బడినీ కాదని కాలినడకన వేరే బడికి వెళ్లలేము...

## బిడ్డల భవిష్యత్తు అగమ్య గోచరం అవ్వడంతో తల్లిదండ్రుల ఆవేదన








**నాయుడుపేట పెన్ పవర్, జూలై 2**

తిరుపతి జిల్లా, నాయుడుపేట, చంద్రబాబు నాయుడు కాలనీలో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ను తుమ్మూరు పాఠశాలలో విలీనం చేయడంతో పిల్లలు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు కాలనీ నుండి 3,4,5 తరగతి విద్యార్థులు తుమ్మూరు పాఠశాల కు వెళ్లాలంటే రైల్వే ట్రాక్ దాటుకొని తుమ్మూరు నందు గల పాత హైవే రోడ్డు దాటుకొని పిల్లలు బడికి వెళ్లాలి. బడికి వెళ్లే సమయంలో అనుకోని ప్రమాదం ఏదైనా జరిగితే మాకు ఎవరు దిక్కు అంటూ తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు. తల్లిదండ్రులు బుధవారం ఉదయం 1,2 తరగతి పిల్లలను బడికి పంపకుండా బడికి తాళం వేసి నిరసన తెలియజేశారు. ఉపాధ్యాయులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు అక్కడకు చేరుకుని తల్లిదండ్రులకు నచ్చజెప్పి సమస్యను పరిష్కరించి బడికి వేసి ఉన్న తాళాలను తెరిపించి విద్యార్థులను బడిలోకి పంపించారు. ఈ సంఘటనలో ఎం.ఈ.ఓ మునిరత్నం మాట్లాడుతూ మీ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళాము త్వరలోనే అధికారులతో మాట్లాడి మీ సమస్యను పరిష్కరించి మీకు న్యాయం చేస్తాం అని తెలియజేయడంతో సమస్య సద్దుమణిగింది. తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇక్కడున్న మేమంతా కూలి పనులు చేసుకునే వాళ్ళం పొద్దున లేవగానే ఎవరు పనికి వాళ్లం వెళ్లిపోతాము. మా పిల్లలను బడికి తీసుకువెళ్లే సమయం కూడా మాకు ఉండదు. కనుక మాకు మా బడే కావాలి. తుమ్మూరు బడికి మా పిల్లను పంపలేము. రానున్న వర్షాకాలంలో రైల్వే అండర్ బ్రిడ్జి క్రింద మొత్తం నీరు చేరిపోతుంది చిన్నపిల్లలు ఆ నీరు దాటుకుని తుమ్మూరు లో ఉన్న బడికి వెళ్ళలేరు. బైపాస్ రోడ్ లో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంది. రోడ్డు దాటే సమయంలో పిల్లలకు జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు మాకు దిక్కు.? చదువు కన్నా ప్రాణం విలువైంది కదా అందుకే ధైర్యం చేసి మా పిల్లలను తుమ్మూరు బడికి పంపించలేం. తిరుపతి జిల్లా కలెక్టర్ మా సమస్యకు సానుకూలంగా స్పందించి మా సమస్యను పరిష్కరించి మా బడి మాకు ఇప్పించండి అంటూ విజ్ఞప్తి చేస్తున్నారు.

# భక్తుల సేవలకు ఆటంకం కల్గిస్తే చర్యలు తప్పవు - టిటిడి

## టిటిడితో సంబంధంలేని బయట వ్యక్తులు సేవలకు ఆటంకం కలిగిస్తే క్రిమినల్ చర్యలు

## ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు తీర్చేందుకు టిటిడి సంసిద్ధం



**తిరుపతి/పెన్ పవర్/జూలై 02**

శ్రీవారి భక్తులకు సేవలు అందించే కాంట్రాక్ట్ ఉద్యోగులు విధులను బహిష్కరించి నిరసనలకు దిగితే చర్యలు తప్పవని టిటిడి పేర్కొంది. కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ న్యాయమైన కోరికలను సదరు శాఖాధిపతులతో చర్చించి పరిష్కరించుకోవాలని కోరింది. న్యాయమైన కోర్కెలను తీర్చడానికి యాజమాన్యం సదా సంసిద్ధంగా ఉందని పేర్కొంది. పారిశుద్ధ్యం, ఆరోగ్యం తదితర శాఖలలో సంబంధిత కాంట్రాక్ట్ ఉద్యోగులు విశేషంగా సేవలు అందిస్తున్నారని, భక్తులకు ఇబ్బందులకు గురిచేసే చర్యలు తీసుకోవద్దని కోరింది. భక్తుల సేవలకు ఉద్యోగులు ఆటంకం కల్గించే చర్యలను నిషేధించే ముఖ్యమైన సేవల నిర్వహణ చట్టం ( ఎస్మా) టిటిడిలో అమలులో ఉందని, సదరు నిబంధనలను ఉద్యోగులు గుర్తు చేసుకోవాలని టిటిడి పేర్కొంది. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్న ఆధ్యాత్మిక సంస్థలో విధులను బహిష్కరించడం సరికాదని సూచించింది. నిబంధనలను ఉల్లంఘించి సమ్మెబాట పడితే ఎస్మా చట్టాన్ని అమలు చేస్తామన్నారు. ఎస్.ఎల్.ఎస్.ఎం.పీ.సీ సంస్థతోపాటు కాంట్రాక్ట్, పలు సొసైటీలలో ఉద్యోగులు పనిచేస్తున్నారని, సదరు ఉద్యోగులు విధులను బహిష్కరిస్తే ఎస్మా చట్టం ప్రకారం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని పేర్కొంది. గతంలో టిటిడిలో విధులను బహిష్కరణ చేసినా మానవతా దృక్పథంతో తిరిగి విధుల్లోకి తీసుకోవడం జరిగింది. ఈసారి విధుల నుండి తొలగించాక విధులను బహిష్కరించిన వారిని ఎలాంటి పరిస్థితుల్లో తిరిగి చేర్చుకోరని టిటిడి తెలిపింది. టిటిడిలో భక్తులకు సేవలు అందించే ఉద్యోగులు ధర్నాలు చేయడం, నిరసన నోటీసులు ఇవ్వడం, ఊరేగింపులు చేయడం చట్టప్రకారం నిషేధం. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటాం. అదేవిధంగా, ఉద్యోగుల విధులకు టిటిడితో సంబంధం లేని బయట వ్యక్తులు ఆటంకం కల్గిస్తే చట్టపరమైన క్రిమినల్ చర్యలకు వెనుకాడమని హెచ్చరించింది. రోగుల వైద్య సేవలను బహిష్కరిస్తే చర్యలు తప్పవు- స్విమ్స్ డైరెక్టర్ శ్రీ ఆర్వీ కుమార్ స్విమ్స్ లో విధులు నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ శ్రీనివాస కార్పోరేషన్ లోని కాంట్రాక్ట్ ఉద్యోగులు గత కొంత కాలంగా పలు రకాల కోరికలను కోరుతూ విధులను బహిష్కరించేందుకు సిద్ధపడుతున్నారని , టిటిడి యాజమాన్యం చాలా సామరస్యంగా పరిష్కరించాలని ఉందన్నారు. సదరు ఉద్యోగులు సంబంధిత శాఖాధిపతులతో చర్చించి పరిష్కరించుకోవాలని సూచించారు. స్విమ్స్ లో ఎస్మా చట్టం అమలులో ఉన్నందున సమ్మె నోటిస్ ఇవ్వడం చట్టవిరుద్ధమన్నారు. వైద్య సేవలకు ఆటంకం కల్గిస్తే విధుల నుండి తొలగించే నిబంధన ఉందని, తమ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. విధులను బహిష్కరించి సమ్మెకు దిగితే ఉద్యోగం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. స్విమ్స్ తో సంబంధం లేని బయట వ్యక్తుల ప్రమేయంతో నిరసనలకు దిగితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. విధులను బహిష్కరించినందుకుగాను, ఒకసారి ఉద్యోగం తొలగించాక, సదరు ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోరనే విషయాన్ని గమనించాలని స్విమ్స్ డైరెక్టర్ ఉద్యోగులను కోరారు.

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రారంభించిన

# "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమం







**శ్రీ కాళహస్తి పెన్ పవర్, జూలై 2 :**

తెలుగుదేశం ప్రభుత్వంలో అమలవుతున్న అభివృద్ధి, సంకల్పం పై ముఖ్యమైన వివరాలు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తోటంబేడు మండలం చిన్నసింగమల గ్రామంలో "సుపరిపాలనలో తొలిఅడుగు" డోర్ టు డోర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలకు మంచి పాలనను, పారదర్శకతను నేరుగా చేర్చేందుకు ఈ కార్యక్రమం ఒక విశేషమైన ప్రయత్నంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,సుపరిపాలనను అందించడం కేవలం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే సాధ్యం అని స్పష్టంగా తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు విజనరీ నేతృత్వం, యువ, ప్రతిభావంతుడైన ఐటి మంత్రి శ్రీ నారా లోకేష్ మార్గదర్శకత్వంలోనే ఇది సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా, రాష్ట్రం మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఒక సంవత్సరం కాలంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించే పాంప్లెట్‌ను సీనియర్ టీడీపీ నాయకుల చేతుల మీదుగా విడుదల చేశారు. ఇప్పటికే 15 రోజుల క్రితం, వైట్ పేపర్ ద్వారా కూడా పూర్తి చేసిన వాగ్దానాలను, ముఖ్యమైన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. డోర్ టు డోర్ ప్రచారంలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గ మరియు టీడీపీ కార్యకర్తలు గ్రామ ప్రజలకు గత ఏడాది కాలంలో రాష్ట్రం మరియు నియోజకవర్గంలో జరిగిన ప్రధాన అభివృద్ధి పనులు గురించి వివరించారు. అలాగే, ప్రజల నుండి ఫిర్యాదులు స్వయంగా స్వీకరించి,వాటి పరిష్కారం కోసం అధికారులను ఆదేశించారు. మీడియాతో మాట్లాడుతూ, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఇలా అన్నారు. మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, యువ నాయకుడు మరియు ఐటి మంత్రి శ్రీ నారా లోకేష్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాము. ప్రజలకు మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తాము. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, అనేక సమస్యలు పరిష్కరించబడి, 'సూపర్ సిక్స్' ప్రణాళికలో భాగంగా అనేక వాగ్దానాలను నెరవేర్చినట్లు తెలిపారు. చిన్నసింగమల పంచాయతీలో ముఖ్యమైన అభివృద్ధి పనులు.

**మొత్తం ?3,52,78,532 విలువ గల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడ్డాయి:**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు: 248 మంది లబ్ధిదారులకు ?1,24,38,000. తల్లికి వందనం: 128 మంది లబ్ధిదారులకు ?16,64,000. దీపం పథకం: 136 మంది లబ్ధిదారులకు ?3,45,932. పశువుల త్రాగునీటి తొట్టెలు: 2 యూనిట్లు, ?75,000. గోకులం షెడ్లు: 2 లబ్ధిదారులు, ?4,60,000. సి.సి. రోడ్లు (120 మీటర్లు): ?4,25,000. స్వయం సహాయ సంఘాలకి రుణాలు (2 గ్రూపులు, 390 మంది): ?1,91,22,300. సమాధి స్థలాలు (6 ఉపగ్రామాలకు రహదారులు, 4000 మీటర్లు): ?82,000 గ్రామ పంచాయతీ నిధుల ద్వారా కొత్త బోర్లు మరియు పైపులైన్లు: ?3,00,000. ప్రాణి సంరక్షణ (పశువుల ఆహార సబ్సిడీ, %ఖ్పా/ఐఊ% లబ్ధిదారులు 20 మంది): ?22,000. వ్యవసాయం (యూరియా ఎరువుల పంపిణీ, 92 మంది రైతులకు): ?2,16,000. సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు పంపిణీ, 18 మంది లబ్ధిదారులు.

**మరిన్ని ప్రణాళికలు ప్రతిపాదనలు...బీ** అన్నదాత సుఖీభవ పథకం కింద 92 లబ్ధిదారులకు ?18,60,000 అందించనున్నది. కొత్త పెన్షన్లు, ఇళ్ల నిర్మాణం, అర్హులైనవారికి కొత్త రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియలో ఉన్నాయి. కార్యక్రమంలో ప్రజలు చెప్పిన సమస్యలను ఎమ్మెల్యే గమనించి, పరిష్కరించమని అధికారులను ఆదేశించారు. స్థానిక అధికారులు, టీడీపీ నాయకులు, గ్రామస్థుల ఉత్సాహభరితంగా పాల్గొనటంతో, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నాయకత్వం మరియు తెలుగుదేశం ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం స్పష్టంగా కనిపించింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజా నాయుడు, నియోజవర్గ పరిశీలకులు అంకయ్య చౌదరి, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, దశరథ ఆచారి, చెంచయ్య నాయుడు, జయచంద్ర నాయుడు, కన్నాలి ప్రతాప్ రెడ్డి,కొన్నలి రమేష్,గుర్రప్ప, కుమారస్వామి,కమల్, సునీల్, గోపి, చంద్రారెడ్డి, భాస్కర్ నాయుడు, భాస్కర్,అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు మార్జిన్ ఆక్రమణలు తొలగింపుపై ప్రత్యేక చర్యలు..!

**నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా.**



**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 2**

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణ పురపాలక సంఘంలో రోడ్డు మార్జిన్ ఆక్రమణలు తొలగింపుపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కమీషనర్ ఫజులుల్లా తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కమిషనర్ మాట్లాడుతూ పురపాలక సంఘం పరిధిలో పాత ఎంఆర్ఓ కార్యాలయం నుంచి జువ్వలపాలెం రోడ్డు వరకు పాత జాతీయ రహదారిపై ఉన్న ఆక్రమణలను తొలగిస్తున్నట్లు కమిషనర్ అన్నారు. అంతేకాకుండా రోడ్డు ప్రక్కనే ఉన్న దుకాణదారులు ఆక్రమణ చేయడంతో ప్రజలు ఎన్నో ప్రమాదాలకు గురవుతున్నారని గ్రహించి ఆక్రమణలు తొలగింపు ప్రక్రియ చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ఇకపై రోడ్డు ప్రక్కన ఉన్న దుకాణదారులు రోడ్లపై నెట్టుడు బండ్లు,వస్తు సామాగ్రితో ఆక్రమణ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆక్రమణదారులకు హెచ్చరించిన కమిషనర్..ఈ క్రమంలో రోడ్లను ఆక్రమించి ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా దుకాణదారులు నడుచుకోవాలని అలా కాకుండా మీ పని మీరు చూసుకుంటారు అంటే అలాంటి వారిపై కఠినమైన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ఈ సందర్భంగా కొనియాడారు..

# పాఠశాలను సందర్శించిన ఎం.పీ.డీ.వో

**కావలి పెన్ పవర్- జులై 2**

కావలి రూరల్ మండల పరిధిలోని సర్వాయపాలెం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి సందర్శించారు. తదుపరి స్కూల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి భోజనం వడ్డించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడి స్కూల్ అభివృద్ధికి సంబంధించి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి , వెల్ఫేర్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# ఎంవీఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్ యెస్ యెస్ విద్యార్థులచే రక్తదాన శిబిరం

**పలమనేరు పెన్ పవర్ జులై 02:**

సాయినగర్ లోగల ఎంవీఆర్ డిగ్రీ కళాశాల నందు జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్. యెస్.యెస్ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోషియేషన్ అధ్యక్షులు డా? యుగంధర్, ఉపాధ్యక్షులు డా?మల్లికార్జున రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి లక్ష్మీసుధ, కళాశాల కరెస్పాండెంట్ ఎంవీఆర్ రెడ్డి మరియు డైరెక్టర్ కిషోర్ కుమార్ పాల్గొన్నారు. విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి,రక్తదాన ప్రాముఖ్యతను తెలియ జేశారు. దాదాపు 30 మంది ఎన్ యెస్ యెస్ వాలంటరీలు,విద్యార్థులు రక్తదానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీసుధ,రక్తదానం చేసిన వాలంటరీలను అభినందించి, భవిష్యత్తు లో మరిన్ని సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు.

# ఘనంగా వంగవీటి రంగా విగ్రహావిష్కరణ

## పాల్గొన్నా మంత్రి నారాయణ, నిమ్మల రామానాయుడు












**కావలి పెన్ పవర్ – (ఆర్సి ఇంచార్జ్) జులై 2**

ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నమైన పరిస్థితుల్లో సైతం అభివృద్ధి కి సంక్షేమాన్ని జోడించి సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వం తమదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. బుధవారం జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి లతో కలసి కావలి పట్టణంలో నలుమూలల పర్యటించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. కావలి రూరల్ ప్రజల దశాబ్దాల కల అయినటువంటి కొత్త శివాలయం నుండి ఇందిరమ్మ కాలనీ వరకు గల రోడ్డు ను కోటి 20 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక సభలో మంత్రి నారాయణ మాట్లాడుతూ కావలి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు కృష్ణారెడ్డి అని, నిరంతరం నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నారని ఆయన పనితీరును కొనియాడారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని, ఖజానా ఖాళీ చేసి లక్షల రూపాయలు అప్పును మిగిల్చి వెళ్లిందన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ ను అందజేయకపోవడంతో అనేక రకాల కేంద్ర ప్రభుత్వ పథకాలు నిలిచిపోయాయన్నారు. అయితే అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నేతృత్వంలో గత సంవత్సర కాలంగా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి కృషి చేశామన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల నిధులను అక్కడే వ్యయం చేసేందుకు వీలుగా నిబంధనలను సవరించామన్నారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు.

**సుపరిపాలన దిశగా ప్రభుత్వ అడుగులు...**

జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గత సంవత్సర కాలంగా విధ్వంసం నుండి వికాసం వైపు పయనించిన ప్రభుత్వ సుపరిపాలనను రాష్ట్ర ప్రజలందరూ గమనించాలన్నారు. గతానికి ప్రస్తుతానికి ఉన్నటువంటి స్పష్టమైన తేడాను గమనించి ప్రజలందరూ ఆశీర్వదించాలన్నారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని, యువత కు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2027 డిశంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు ను కచ్చితంగా పూర్తి చేస్తామన్నారు. తనకు కావలితో ఎంతో అనుబంధం ఉందని, తమ ప్రాంతమైన పాలకొల్లు మాదిరే ఇక్కడా అక్వాకల్చర్ బాగా అభివృద్ధి చెందిందని, శాసన మండలి సభ్యులు బీద రవిచంద్రతో కలిసి పనిచేసామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే తపనగల వ్యక్తి కృష్ణారెడ్డి అని, అలాగే కష్టపడి పనిచేయడంలో మంత్రి నారాయణ తమలాంటి వారికి ఆదర్శమన్నారు.

**కావలి పట్టణం పారిశ్రామికంగా ముందంజ వేస్తుంది....**
**ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి**

రాబోయే రోజుల్లో కావలి పట్టణం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. పోర్టు, ఇతర పరిశ్రమల రాకతో యువత కు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. కావలి ప్రజల దశాబ్దాల కల నెరవేర్చినటువంటి మంత్రి నారాయణ ను కావలి ప్రజలు జీవితకాలం మరువరన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకగుణంగా పనిచేస్తూ, వారికి తోడునీడగా ఉంటూ, నిరంతరం శ్రమ చేసే వ్యక్తి మంత్రి నారాయణ అని అన్నారు. అదేవిధంగా కావలి రైతాంగానికి 3 కోట్ల 80 లక్షల నిధులు మంజూరు చేసిన ఇరిగేషన్ మంత్రికి తమ కృతజ్ఞతలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్, ఇతర ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కావలిలో పలు అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాలలో కావలి ఎమ్మెల్యే కావ్య తో కలిసి పాల్గొన్న రాష్ట్ర మంత్రులు పొంగూరి నారాయణ, నిమ్మల రామానాయుడు





**కావలి పెన్ పవర్ – (ఆర్సి ఇంచార్జ్) జులై 2**

కావలి పట్టణంలో మాజీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు వంగవీటి మోహనరంగా కాంశ్య విగ్రహం ఆవిష్కరణకు బుధవారం రాష్ట్ర మంత్రులు కావలికి ఇచ్చేశారు మొదటిగా కావలి చేరుకున్న రాష్ట్ర మంత్రులకు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కావలి పట్టణంలో ఆధునికరించిన పుల్లారెడ్డి నగర్ పార్కును రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ,నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కలిసి ప్రారంభించారు. అనంతరం ఆర్డిఓ ఆఫీస్ దగ్గరలో ఉన్న మెప్మా మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ మార్ట్ ల ను ప్రారంభించారు. అనంతరం అక్కడ మహిళలు సేకరించి నా ఉత్పత్తులను వారు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కావలి వెంగళరావునగర్లో ఆధునికరించిన ఉర్దూగర్ షాది ఖానా భవనం పున ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కావలి పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో అభివృద్ధి లో ముందుకి సాగుపోతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,బిజెపి, జనసేన నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో చైన్ స్నాచింగ్ కేసులను చేదించిన

### శ్రీకాళహస్తి డి.ఎస్.పి నరసింహమూర్తి మరియు వన్ టౌన్ పట్టణ సీఐ గోపి





**శ్రీకాళహస్తి పెన్ పవర్,జులై 1 :**

కాళహస్తి పట్టణం మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో గత కొంతకాలంగా జరుగుతున్న చైన్ స్నాచింగ్ కేసులను చేదించారు సుమారు 13 లక్షల 139.170 గ్రాముల బంగారు. ఆభరణాలు మరియు ఒక హీరో స్పెండర్ ప్లస్ మోటార్ స్వాధీనం చేసుకున్నారు వీరిలో ముగ్గురిని పట్టుకోగా విరు వందలూరు కండ్రిక గ్రామం తమిళనాడు రాష్ట్రానికి చెందినవారుగా గుర్తించారు ఈ చైన్ స్నాచింగ్ ముద్దాయిలను పట్టుకొనడంలో ప్రతిభకనబరిచిన నాగభూషణం అదనపు ఎస్పి, శ్యాంసుందర్ డి.ఎస్.పి క్రైమ్. శ్రీకాళహస్తి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ. గోపి మరియు వారి సిబ్బందిని ఎస్పీ హర్షవర్ధన్ రాజు అభినందించి, రివార్డులను ప్రకటించారు.

## 'సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి'

**శ్రీకాళహస్తి పెన్ పవర్,జులై 2**

శ్రీకాళహస్తిలో బుధవారం ఉదయం స్వర్ణముఖి బ్రిడ్జి దగ్గర బిల్డింగ్ వర్కర్ సమస్యలపై ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కత్తి రవి మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని చెప్పారు. 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు రూ.3 వేలు చొప్పున పెన్షన్ ఇవ్వాలని చెప్పారు. సంక్షేమ బోర్డుకు వచ్చే నిధులను భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు పెట్టాలని తెలిపారు.




## శ్రీ కాళహస్తి పట్టణంలో సుపరిపాలనలో తొలి అడుగు





**శ్రీ కాళహస్తి – పెన్ పవ,జూలై 2.**

శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు ఈరోజు శ్రీకాళహస్తి పట్టణంలోని 19వ వార్డు నందు గల 49వ బూతులో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్ అధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జి. విజయకుమార్ మాట్లాడుతూ సుపరిపాలనకి తొలి అడుగు



కరపత్రాలు అందించి ఏడాదిలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,పరిశ్రమలు, కార్పొరేషన్లకు కేటాయించిన నిధులు మరియు మత్స్యకార భరోసా, అన్నా క్యాంటీన్లు ద్వారా పేదలకు ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించడం, రైతుకు తొమ్మిది గంటల ఉచిత విద్యుత్తు, చేనేతల పవర్ లూమ్స్ కు ఆయిదు వందల యూనిట్లు,హ్యాండ్ లూమ్స్ కు రెండు వందల యూనిట్లు ఉచిత విద్యుత్తు, దీపం పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం ,తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి పదహైదు వేల రూపాయలు ఇవ్వడం, అర్హత కలిగిన పింఛనుదారులకు ప్రతి నెల 4000 రూపాయలు ఇవ్వడం దివ్యాంగులకు 6000 రూపాయలు పూర్తి వైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలు పింఛను ఇవ్వడం మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాబోవు రోజులలో ముఖ్యమంత్రి వర్యులు ఆధ్వర్యంలో పోలవరం పూర్తి చేయడం అమరావతి రాజధాని పునర్నిర్మాణం చేయడం, నదుల అనుసంధానం చేయడం జరుగుతుందని మరియు ప్రజలకు ఏ ఏ సంక్షేమ పథకాలు అందించబోతున్నాము వివరాలు తెలియపరచి అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధించిన అధికారులకు తెలిపి పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ గాదిపాకల గోపీనాథ్ యూనిట్ ఇన్చార్జి రామకృష్ణ బూత్ ఇన్చార్జి సురేష్ మరియు తెలుగుదేశం నాయకులు వాసు నాయుడు, శివయ్య, చెంచయ్య, అరుణ్ ,అమరావతి అమ్మ, తులసమ్మ, ద్రాక్షాయని ,బత్తయ్య, పద్మావతి, లోకయ్య, వసంతరావు, మోహన్ ,పరశురాం మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుజ్జా కుటుంబానికి అండగా ఉంటా

### - ఎమ్మెల్యే డా. పాశిం సునీల్ కుమార్





**గూడూరు,పెన్ పవర్,జూలై 2**

ఇందిరమ్మ కాలనీలో మంగళవారం చోటుచేసుకున్న రైలు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన తెదేపా కార్యకర్త బుజ్జా వెంకట సుబ్బయ్య భౌతిక చిత్రపటానికి గూడూరు శాసన సభ్యులు డా. పాశిం సునీల్ కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన బుజ్జా కుటుంబ సభ్యులను పరామర్శించారు. టిడిపి కుటుంబం లో ఒక కార్యకర్తను కోల్పోవడం బాధాకరమని, వారి కుటుంబానికి తగిన న్యాయం చేయడం పార్టీ యొక్క బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. పార్టీ తరపున పూర్తి సహాయసహకారంతో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జహంగీర్,రహీం, శివ,చెంచు రామయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైక్ రైడింగ్ చేసే పోకిరిలపై ఉక్కు పాదం..!

### నాయుడుపేట అర్బన్ సీఐ బాబి హెచ్చరిక..




**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 2**

తిరుపతి జిల్లా నాయుడుపేట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ రైడింగ్ చేసే పోకిరిలపై ఉక్కు పాదం మోపుతున్నట్లు సిఐ బాబి అన్నారు..బుధవారం సిఐ బాబి మాట్లాడుతూ నిషేధిత సౌండ్ హారన్ చేస్తూ బైకులపై రైడింగ్ చేసే యువతపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ బాబి వెల్లడించినట్లు తెలిపారు.ముఖ్యంగా నాయుడుపేట పట్టణ పరిసర ప్రాంతాలలో ప్రజల మధ్య ద్విచక్ర వాహనదారులు నిషేధిత సౌండ్ హారన్,వాహనాలు నడపరాదని సిఐ బాబి వాహనాదాలకు తెలిపారు.. పోలీసుల సూచనలను ధిక్కరించి నిషేధిత సౌండ్ హారన్ వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ముఖ్యంగా యువత బైక్ రైడింగ్ లు,నిషేధిత సౌండ్ హారన్ వాహనాలు నడపరాదని అలా నిబంధనలు ధిక్కరించి వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేసి నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వాహనదారులకు కఠినంగా హెచ్చరికలు జారీ చేశారు.

## గంగవరంలో ఘనంగా ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి జన్మదినోత్సవం

**పలమనేరు పెన్ పవర్ జులై 02**

గంగవరం మండల కేంద్రంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటాయి. మంగళవారం పోలీసు స్టేషన్ ప్రక్కన పెద్దఎత్తున బాణసంచా కాల్చి, తెలుగుదేశం నాయకులు భారీ కేకు కత్తిరించి కార్యకర్తలకు పంచిపెట్టారు.అలాగే పేదలకు అన్నదానం నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదినోత్సవం సందర్భంగా రోడ్డుపై ఏర్పాటు చేసిన స్వాగత ఆర్చి చూపరులను బాగా ఆకట్టుకున్నది. ఇందులో టీడీపీ మండల అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్,కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు మురళి,ప్రసాద్ నాయుడు,అలకుప్పం రాజన్న,హరి బాబు, వెంకటేష్ నాయుడు, రాంమ్మోహన్ నాయుడు,రెడ్డి శేఖర్, మొగిలిరెడ్డి,అరుణ్ కుమార్ రెడ్డి,ఎస్ సి సెల్ అధ్యక్షులు రవి,ఆనంద్ నాయుడు,బాలాజీ,ప్రభాకర్,సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం

### ఎస్సీ ఎస్టీలకు ఎటువంటి సమస్య ఉన్న చైర్మన్ దృష్టికి తీసుకుని రండి

### డివిజన్ లెవెల్ విజిలెన్స్ - మానిటరింగ్ చైర్మన్






**సూళ్లూరుపేట, పెన్ పవర్, జూలై 2**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ పరిధిలో ఎస్సీ ఎస్టీలకు ఎటువంటి సమస్యలు ఉన్న తమ వద్దకు తీసుకుని రావాలని సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు డివిజన్ లెవెల్ విజిలెన్స్ -మానిటరింగ్ చైర్మన్ ఇ కిరణ్ మై తెలియజేశారు. చైర్మన్ మాట్లాడుతూ సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ లోని 9 మండలాలలోని ఎస్సీ ఎస్టీలకు కుల వివక్షత, అంటరానితనం, బానిస తత్వం, రెవెన్యూ సమస్యలు, ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకుని రావాలని, గతంలో జరిగిన సమావేశంలో వచ్చిన పలు సమస్యలను పరిష్కరించడం జరిగిందని తెలియజేశారు. పై కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబర్ పార్వతయ్య, డీఎస్పీ చెంచుబాబు, 9 మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల మెంబర్లు నలాజాం రాము, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్వోదయ మండలి అద్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు

### కలెక్టర్ ని కలిసిన మండలి సభ్యులు



**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు జులై 2:**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సర్వోదయ మండలి (సర్వ సేవా సంఘ్ అఖిల భారత సర్వోదయ మండలి అనుబంధ సంస్థ) ఆధ్వర్యంలో విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంబాబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రవిబాబు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలని నెల్లూరు జిల్లాలో మరింతగా విస్తృతం చేస్తామన్నారు. సాంఘిక, వైద్య, సామాజిక సేవల్లో తమ సంస్థ ముందుంటుందని తెలిపారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ ని కలిసి తమ సంస్థ చేస్తున్న కార్యక్రమాలని వివరించి తమకు సహకారం ఇవ్వాలని వారు కోరారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీని కలెక్టర్ ఆనంద్ కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ఆర్గనైజింగ్ కార్యదర్శులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తమ సంస్థ ఎల్లవేళలా అండగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లాలోని పల్లిపాడు లో ఉన్న పినాకిని గాంధీ ఆశ్రమాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో పాటు జిల్లా సభ్యులు సందర్శించి గాంధీజీకి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా నూతన కార్యవర్గ కమిటి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్. ప్రేమకుమార్, జిల్లా ఆర్గనైజర్ గాలి అంకయ్య, జిల్లా జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎం జి చంద్రశేఖర్, జిల్లా వైస్ ప్రెసిడెంటు ఆర్. రత్నరాజు, జాయింట్ సెక్రటరీ ఎస్. వేదాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 3న ప్రైవేట్ పాఠశాలల బంద్



**గూడూరు,పెన్ పవర్,జూలై 2**

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తమపై జరుగుతున్న ఏకపక్ష చర్యలకు నిరసనగా జూలై 3న పాఠశాలలను మూసివేయనున్నట్టు గూడూరు ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పవన్ తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును 10 సంవత్సరాలకు పొడిగించటం, ప్రతిభా అవార్డులకు ఈ స్కూల్స్ విద్యార్థులను చేర్చడం, తల్లికి వందనం పథకాన్ని అన్వయించటం వంటి నిర్ణయాలకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అయితే కొంతమంది అధికారులు అనవసర తనిఖీలు, షోకాజ్ నోటీసులు, బెదిరింపులతో నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఆర్టిఐ దరఖాస్తులపై కూడా బలవంతాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు 40 లక్షల విద్యార్థులకు, 3 లక్షల సిబ్బందికి నష్టాన్ని కలిగిస్తాయని తెలిపారు. సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# జాతీయ వైద్యుల దినోత్సవం









**పలమనేరు పెన్ పవర్ జులై 02**

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎమ్ఎ) పలమనేరు బ్రాంచ్ అధ్యక్షులు డా.యుగంధర్ ఆధ్వర్యంలో పట్టణం నందు పలుచోట్ల మెడికల్ క్యాంపులు, అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు మరియు హెల్త్ అవేర్నెస్ క్యాంపులు నిర్వహించారు.ప్రఖ్యాత వైద్యులు,బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ విగ్రహానికి పూలమాల వేయడంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. సమాజ స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ పెద్దపంజాని మండలం లింగాపురం లోని ఓవృద్ధాశ్రమంలో వైద్య శిబిరం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గంగవరం నడింపల్లిలోని అక్షర వికలాంగుల పాఠశాలలో విద్యార్థులు మరియు సిబ్బందికి అవసరమైన ఆరోగ్య సేవలను అందించి, అన్నదానం నిర్వహించారు. డాక్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రఖ్యాత చెవి,ముక్కు మరియు గొంతు నిపుణులు డాక్టర్ యుగంధర్ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థులకు ఆరోగ్య అవగాహన శిబిరాన్ని నిర్వహించారు.అలాగే పట్టణంలోని బృందావనం ఎడ్యుకేషనల్ సొసైటీలో ఆరోగ్య అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఆరోగ్యానికి హాని కలిగించే సూక్ష్మజీవుల నుండీ తమను తాము ఎలా రక్షించుకోవాలి, అలాగే ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి అని వివరించారు. డాక్టర్స్ డే పురస్కరించుకుని గంగవరం ఎంవీఆర్ డిగ్రీ కళాశాల నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి, రక్తదానం ప్రాముఖ్యతను డా.యుగంధర్ ఇక్కడి విద్యార్థులకు వివరించారు.విద్యార్థులకు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు,మహిళా విద్యార్థులకు జీవనశైలిలో మార్పుల గురించి అలాగే ఆహారంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆయన వివరించారు.ఈ కార్యక్రమాల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డా. మల్లిఖార్జున రెడ్డి,డా.శ్రీనివాసులు, డా.మురళి మరియు సమాజ సేవకులు శ్రీపురం సీతారామయ్య తదితరులు ఉన్నారు.

**డాక్టర్ల సమస్యలపై ప్రత్యేక సమావేశం**

మంగళవారం సాయంత్రం గంగవరం నందున్న ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో అప్నా ప్రెసిడెంట్ డా.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ల సమస్యలు మరియు డాక్టర్ల విధులు సమాజసేవ వంటి విషయాల గురించి ప్రస్తావన జరిగింది. పలమనేరు సీనియర్ వైద్యులు డా.కదిరప్ప, డా.బలరాం, డా.వరలక్ష్మి, డా.లక్ష్మీనారాయణ శెట్టి, డా.జనార్ధన్ మరియు అప్నా ప్రెసిడెంట్ డా.సుబ్బారెడ్డి లకు పలమనేరు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్య సేవారత్న అవార్డులు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.

# ఘనంగా బిఎంఆర్ జన్మదిన వేడుకలు

### భారీ కేక్ కట్ చేసీ సంబరాలు జరిపిన అభిమానులు




**కావలి రూరల్ - పెన్ పవర్ జులై 2**

మాజీ ఎమ్మెల్యే మరియు రాజ్యసభ సభ్యులు బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, డాక్టర్ బీద మస్తాన్ రావు జన్మదినము సందర్భముగా కావలి రూరల్ మండలం పరిధిలోని అనేమడుగు, సర్వాయపాలెం దగ్గర ఉన్న గిరిజన కాలనీలో బుధవారం బిఎంఆర్ అభిమాని గోళ్ళమురళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దాదాపు 250 మంది సమక్షంలో భారీ కేక్ కట్ చేసీ జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నెల్లూరు జిల్లా బిసి నాయుకులు మాజీ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు దేవరాల సుబ్రహ్మణ్యం, మాజీ మునిసిపల్ చైర్మన్, నగళ్ళ శ్రీనివాస్ కిరణ్ మాట్లాడుతూ బిఎంఆర్ ఎంతో మంది నిరుద్యోగులకు వివిధ విభాగాల్లో ఉద్యోగాలు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. ఉచిత కంటివైద్య శిబిరములు నిర్వహించి, మందులు, కంటి అద్ద ములు, అవసరం అయిన వారికి, కంటి ఆపరేషన్ లు నిర్వహించి,పేద, బడుగు, బలహీన, వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. బిఎంఆర్ ఆయురారోగ్యాలతో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, ముందు ముందు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ మాల్యాద్రి, చలపతిరావు,, శేషు యాదవ్, గాదంశెట్టి వేణుగోపాల్, పాదర్తి నాగరాజు, శ్రీనివాసులు, శివకృష్ణ, టీసీ మాల్యాద్రి, ఖాదర్ బాష, గానీభాష తదితరులు పాల్గొన్నారు.

# హైవే పై ప్రమాదం





**శ్రీకాళహస్తి పెన్ పవర్.,జులై 2**

శ్రీకాళహస్తి మండలం ఉండమన్నాడు హైవేపై బుధవారం తెల్లవారుజామున పాదం జరిగింది. చేపల లోడ్డుతో నెల్లూరు నుంచి తిరుపతి వెళుతున్న ఓ లారీని, తిరుపతి నుంచి విజయవాడ వెళ్తున్న మరో లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మండలం బండారుపల్లి కి చెందిన యువకుడు డ్రైవర్ శోభన్ బాబు అక్కడి కి అక్కడే మరణించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సర్వేపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు...ఇంటింటికీ తెలుగుదేశం.





**మనుబోలు, (పెన్ పవర్) జూలై 02**

మనుబోలు మండలం కొమ్మలపూడిలో తొలి అడుగు.... ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించిన చంద్రమోహన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, శృతి. సోమిరెడ్డికి ఆత్మీయ ఆహ్వానం పలికిన కొమ్మలపూడి వాసులు. ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలను ఆరా తీసిన సోమిరెడ్డి. మీడియాతో సోమిరెడ్డి మాట్లాడుతూ.... ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభిస్తున్నట్లు వెల్లడి. సూపర్ సిక్స్ పథకాల హామీని నెరవేర్చడంతో పాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్న సోమిరెడ్డి. సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు సారథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోందన్న చంద్రమోహన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో సేవలు పొందుటకు "ముఖ ఆధారిత" తప్పనిసరి

### - ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్

**పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 2**

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం. ఐసిడిఎస్ నాయుడుపేట ప్రాజెక్టు పరిధిలోని నాయుడుపేట మండలం, ఓజిలి మండలం, పెళ్లకూరు మండలం లోని 216 అంగన్వాడీ కేంద్రంలోని లబ్ధిదారులందరికీ తెలియజేయునది ఏమనగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన" పోషణ్ ట్రాకర్" యాప్ నందు కేంద్రంలోని లబ్ధిదారులందరికీ ముఖ ఆధారిత ద్వారా ప్రతి ఒక్కరి ఆధార్ నమోదు చేసి ఆధార్కు లింక్ అయినా ఫోన్ నెంబర్ కు ఓటిపి ద్వారా వారి ఫోటో/ వీడియో తీసి నమోదు చేయవలెను. మరియు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి "బాల సంజీవిని" యాప్ నందు కూడా ముఖ ఆధారిత నమోదు చేయవలెను. నమోదు చేయని యెడల అంగన్వాడీ కేంద్రమునకు సంబంధించిన ఎటువంటి సేవలు అందించలేమని పై అధికారులు తెలియజేశారు. కావున ప్రాజెక్ట్ పరిధిలోని లబ్ధిదారులకు తెలియజేయడమేమనగా మీ యొక్క ఆధార్ లో అప్డేట్ చేయించుకుని అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేసుకుని సేవలు పొందవలసినదిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కే. ఉమామహేశ్వరి తెలియజేశారు.



# పాఠశాలలు ఆకస్మిక తనిఖీ



**సోమల/పెన్ పవర్/జూలై 2**

సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ ఎం ఓ శశిధర్ ఎంఆర్పి కార్యాలయాన్ని, నంజంపేట, ఇరికిపెంట ఎంపీపీఎస్ పాఠశాలలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరములు పైబడిన పిల్లలను బడిలో చేర్చాలన్నారు. ఐదవ తరగతి పూర్తి చేసుకున్న పిల్లలను ఆరవ తరగతిలో చేర్చాలన్నారు బడికి రాని పిల్లలను గుర్తించి బడిలో చేర్చేటట్లుగా పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శశిధర్ , సీఎం ఓ మదు సూదన్ , మండల విద్యాశాఖ అధికారులు కేశవరెడ్డి, శివ రత్నమ్మ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్యక్రమాలు పరిశీలన



**సోమల/పెన్ పవర్/జూలై 2**

సోమల మండల అభివృధి అధికారి సిహెచ్ నారాయణ కందూరు గ్రామ పంచాయతి నందు బుధవారం వివిధ గ్రామాలలో పర్యటించి పంచాయతీ నందు జరిగుచున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రానున్న రోజులలో వర్షాలు వచ్చే అవకాశం ఉనందున్నా పారిశుధ్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని, త్రాగునీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ చేస్తూ తాగు నీరు సరఫరా చేయాలని పంచాయతీ కార్యదర్శులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీ సెక్రటరీ జయశంకర్,పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ కామరాజు**





**రేణిగుంట/పెన్ పవర్/జూలై 02**

వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ కామరాజు తెలియజేశారు. బుధవారం ఎల్లమండెం నందు జరిగిన గ్రామ సభలో డెంగ్యూ, డయేరియా ఇతర సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పై ప్రతి ఒక్కరుకు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, టైఫాయిడ్, బోదకాలు వంటి వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వారంలో ఒకరోజు "డ్రైడే కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం నిర్వహించాలని తెలిపారు. ఇంటింటికి తిరిగి దోమల లార్వా సర్వే కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాఘవేంద్ర, ఏ.ఎన్.ఎం. జయంతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదోవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి నగదు బహుమతి.

**కావలి రూరల్ - పెన్ పవర్ జులై 2**

కావలి మండల పరిధిలోని సర్వాయపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్లో ఇటీవల పదోవ తరగతిలో 592/600 అత్యధిక మార్కులు సాధించిన ఇన్నమూరి. జ్యోష్న కు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి రమణ ఆధ్వర్యంలో రత్తమ్మ ఫౌండేషన్' వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.వి.న్ ప్రసాద్ రావు శాలువాతో సత్కరించి మెమొంటో, జిప్పు ఫైల్ మరియు నగదు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సర్వాయపాలెం ప్రధానోపాధ్యాయులు పి. రమణ మాట్లాడుతూ ఎం. వి. ఎన్. ప్రసాద్ రావు తన భార్య జ్ఞాపకార్థము 'రత్తమ్మ ఫౌండేషన్' స్థాపించి ఇంత దూరం వచ్చి, అత్యధిక మార్కులు సాధించిన ఇన్నమూరి. జోష్నాను గుర్తించి, సత్కరించడం వలన రాబోయే టెన్త్ క్లాస్ విద్యార్థులకు నూతన ఉత్సాహాన్ని కలిగించిందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలోని బడుగు బలహీన వర్గాల విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్ట్ తరపున సహాయ సహకారాలు అందించాలని పి.వి.ఎన్. ప్రసాద్ రావు ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కావలిలో పలు అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాలలో కావలి ఎమ్మెల్యే కావ్యతో కలిసి పాల్గొన్న రాష్ట్ర మంత్రులు పొంగూరి నారాయణ, నిమ్మల రామానాయుడు.














**కావలి రూరల్ - పెన్ పవర్ జులై 2**

కావలి పట్టణంలో మాజీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు వంగవీటి మోహనరంగా కాంశ్య విగ్రహం ఆవిష్కరణకు బుధవారం రాష్ట్ర మంత్రులు కావలికి ఇచ్చేశారు మొదటిగా కావలి చేరుకున్న రాష్ట్ర మంత్రులకు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కావలి పట్టణంలో ఆధునికరించిన పుల్లారెడ్డి నగర్ పార్కును రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ,నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కలిసి ప్రారంభించారు. అనంతరం ఆర్డిఓ ఆఫీస్ దగ్గరలో ఉన్న మెప్మా మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ మార్ట్ ల ను ప్రారంభించారు. అనంతరం అక్కడ మహిళలు సేకరించి నా ఉత్పత్తులను వారు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కావలి వెంగళరావునగర్లో ఆధునికరించిన ఉర్దూగర్ షాది ఖానా భవనం పున ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కావలి పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి లో ముందుకి సాగుపోతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,బిజెపి, జనసేన నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అభినందించిన కోలా ఆనంద్







**శ్రీకాళహస్తి పెన్ పవర్, జూలై :**

భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా శ్రీ పోకల వంశీ నాగేంద్ర మాధవ్ ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ , వారిని సభలో ఆత్మీయంగా అభినందించారు. విజయవాడలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ నందు జరిగిన రాష్ట్ర అధ్యక్షుని ఎన్నిక జరిగిన సభలో బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు , జిల్లా అధ్యక్షులు మరియు బిజెపి నాయకులతో కలిసి కోలా ఆనంద్ , పాల్గొని అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మాధవ్ , నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, రాష్ట్రాభివృద్ధి కోసం తమవంతు కృషి చేసి విజయవంతం కావాలని కోలా ఆనంద్ , ఆకాంక్షించారు.

## కొనసాగుతున్న ఉచిత యోగా క్లాసుల




**మాచర్ల : జులై 02 (పెన్ పవర్)**

శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 8:00 వరకు మగవారికి (పురుషులకు). సాయంత్రం 5:30 నుండి 6:30 వరకు ఆడవారికి (మహిళలకు) ఉచిత యోగా క్లాసులు. మాచర్ల శ్రీశైలం రోడ్డులో గల స్వామి వివేకానంద సేవాశ్రమం నందు ఉచిత యోగ క్లాసులు కొనసాగుతున్నట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. జనవరి 26, 2025 రిపబ్లిక్ డే నుండి ప్రారంభమైన ఈ ఉచిత యోగ క్లాసులు ఇప్పటివరకు నిర్విఘ్నంగా కొనసాగుతున్నట్లు మెట్టు గోవింద రెడ్డి. తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు మన ముఖ్యమంత్రి వర్యులు పూజ్యులు, పెద్దలు శ్రీ నారా చంద్రబాబు నాయుడు. యొక్క ఆదేశాల మేరకు యోగ మాసంగా ప్రకటించినందున ఆ నెల రోజులు మున్సిపల్ ఆఫీసులో యోగ శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు గోవిందరెడ్డి తెలిపారు. ఆ తరువాత అనగా జూన్ 22వ తేదీ నుండి మన ప్రధానమంత్రి వర్యులు పూజ్యులు, పెద్దలు శ్రీ నరేంద్ర మోడీ. యొక్క స్ఫూర్తితో మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పూజ్యులు, పెద్దలు శ్రీ నారా చంద్రబాబు నాయుడు యొక్క ఆదేశాల మేరకు ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి ఎనిమిది గంటల వరకు పురుషులకు ప్రతిరోజు సాయంత్రం 5 గంటల 30 నిమిషాల నుండి 6 గంటల 30 నిమిషాల వరకు మహిళలకు ఉచితంగా యోగ క్లాసులు. కొనసాగిస్తున్నట్లు మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. యోగ ప్రతి ఇంటికి వెళ్ళాలి, ప్రతి వ్యక్తికి వెళ్ళాలి ఆరోగ్యభారతగా వెలగాలి , ఆరోగ్య ఆంధ్రగా వెలగాలి ముఖ్యంగా ఆరోగ్య మాచర్లగా వెలగాలి అనే సంకల్పంతో ఈ ఉచిత యోగ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఈ ఉచిత యోగా క్లాసులలో పాల్గొని తమ జీవన విధానం మార్చుకుని ఆరోగ్యవంతులుగా తయారు కాగలరని ఆశిస్తున్నట్లు గోవిందరెడ్డి తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ 944000 6813 మరియు 9346162835 లను సంప్రదించగలరు.

## పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అండగా నిలుస్తున్న రాజ మల్లేశ్వర్ కొల్లి

**15 ఏళ్లుగా నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం**

**తాజాగా విద్యార్థిని చదువుకు 25 వేలు ఆర్థిక సహాయం**



**పెన్ పవర్ చల్లపల్లి జూలై 2**

మోపిదేవి మండలం శివరామపురం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు, పారిశ్రామికవేత్త కొల్లి ఆనంతయ్య గారి కుమారుడు కొల్లి రాజ మల్లేశ్వర్ గడిచిన 15 ఏళ్లుగా పేద విద్యార్థులకు చదువు నిమిత్తం ఆర్థిక సహాయం చేస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. చల్లపల్లిలో విద్యాభ్యాసం పూర్తయిన అనంతరం బెంగుళూరు లో జేపీ మోర్గాన్ (అమెరికన్ బ్యాంక్) లో పనిచేసి, విశ్వేశ్వర ఫెమ్స్ ప్రవేటు లిమిటెడ్ సంస్థను స్థాపించి ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. కోవిడ్ సమయంలోనూ, వరదల సమయంలోనూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆయన తాను పుట్టిపెరిగిన చల్లపల్లి పరిసర ప్రాంతాలలో నిరుపేద విద్యార్థులను చదివిస్తున్నారు. డబ్బులేక పిల్లల చదువులు ఆగిపోకూడదు అనే లక్ష్యంతో నిరుపేదలకు అండగా నిలుస్తున్న రాజ మల్లేశ్వర్ సేవలు ఆమోఘమని పలువురు కొనియాడారు.

## చిలకలూరిపేట నుండి నరసరావుపేట వెళ్లే రహదారిలో తనిఖీ

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 02**

మూడు విభాగాల అధికారులు సంయుక్తంగా విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు. బ్రేక్ ఇన్స్పెక్టర్ గోపాల్ రావు ఆధ్వర్యంలో స్కూల్ బస్సులతో పాటు ఇతర వాహనాలను చిలకలూరిపేట నుండి నరసరావుపేట వెళ్లే రహదారిలో తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా మొత్తం 30 వాహనాలను పరిశీలించగా 12 వాహనాలపై కేసులు నమోదు చేసి, ?47,200 జరిమానా విధించారు.

**నమోదు చేసిన కేసుల వివరాలు:** ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ లేనివి: 2 డ్రైవర్ యూనిఫాం లేనివి: 3 ఫస్ట్ ఎయిడ్ కిట్ లేనివి: 3 ఫిట్నెస్ సర్టిఫికెట్ లేనివి: 1 పర్మిట్ లేనివి: 1 డ్రైవింగ్ లైసెన్స్ లేనివి: 1. పొల్యూషన్ సర్టిఫికెట్ లేని వాహనాలపై, పన్ను చెల్లించని వాహనాలపై, అలాగే హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిపై కూడా కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని సరైన పత్రాలను వెంట ఉంచుకోవాలని అధికారులు సూచించారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

